ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్

ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న ప్రజలు

- వేలాదిగా కదలిన జనం
- కళాకారుల ఆటపాటలకు ఉత్సాహంతో యువత కేరింతలు
- సభ విజయవంతంతో నయా జోష్

సభకు హాజరవుతున్న వృద్ధుడు

షాద్‌నగర్/ షాద్‌నగర్‌టౌన్/ షాద్‌నగర్‌రూరల్, నవంబర్ 27 : రోడ్లన్ని గులాబీ తోటలుగా మారాయి. ఎక్కడ చూసినా గులాబీ జెండల పూదోటలే కనిపించాయి. షాద్‌నగర్ పట్టణ ప్రధాన రోడ్లన్ని జనసంద్రాన్ని తలపించాయి. కనివిని ఎరుగని రితీలో ప్రజలు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వై. అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో సోమవారం షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ బహిరంగ సభకు ప్రజలు పోటెత్తారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలు కొందుర్గు, చౌదరిగూడ, నందిగామ, కొత్తూరు, కేశంపేట, ఫరూఖ్‌నగర్ మండలాలోని అన్ని గ్రామాల నుంచి వందాలాది ప్రజలు సభకు తరలి వచ్చారు. బీఆర్ఎస్ జెండాలు, సీఎం కేసీఆర్ చిత్ర పటాలతో సభ ప్రాంగణానికి తరలి వచ్చారు. చంటిపిల్లలతో ఆడపడుచులు తమ ప్రియతమ నాయకుడు సీఎం కేసీఆర్‌ను చూసేందుకు తరలివచ్చారు.

జనమే జనం..

మేడారం జాతరను తలపించేలా షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు జనసందోహం తరలి వచ్చారు. సుమారు 60వేల మంది సభ ప్రాంగణంలోకి రావడంతో కనుచూపు మేరా కార్యకర్తలు, ప్రజలతో కిక్కిరిసిపోయింది. చెట్టు, పుట్ట, గట్టు ఎక్కడ చూసిన బీఆర్ఎస్ జెండాలను పట్టుకుని జై తెలంగాణ, జై సీఎం కేసీఆర్ నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది.

కేసీఆర్ మాటలకు హర్షధ్వానాలు

షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని వైదానంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగానికి ప్రజలు హర్షధ్వానాలతో సంతోషం వ్యక్తం చేశారు. కేసీఆర్ సభ ప్రాంగణానికి హెలికాప్టర్‌లో విచ్చేసినప్పటి నుంచి సభ ప్రాంగణంలో యువత, మహిళలు, కార్యకర్తలు, దేశ్‌కినేత సీఎం కేసీఆర్ అంటూ హోరెత్తించారు. సీఎం కేసీఆర్ జిందాబాద్, అంజన్న జిందాబాద్ అంటూ యువత కేరింతలు కొట్టారు. సభలో కళాకారులు పాడిన రామక్క పాట అందరిని ఆకట్టుకుంది. వారిలో మరింత ఉత్సాహం నింపేలా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తనయుడు మురళీ యాదవ్ స్టెప్పులు వేశారు. సభ వద్ద పోలీసులు బారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

రామక్క పాటకు స్టెప్పులు వేస్తున్న యువత

కార్యకర్తల్లో నూతన ఉత్తేజం

షాద్‌నగర్ మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం కావడంతో నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నిండింది. తమ ప్రియతమ నాయకుడు అంజన్న భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సభకు వచ్చిన ప్రజలకు బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

నందిగామ : సీఎం కేసీఆర్ సభకు తరలుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

షాద్‌నగర్: యువతలో నూతన ఉత్తేజాన్ని నింపుతున్న యువ నాయకుడు మురళీయాదవ్

కేశంపేట : లేమామిడి నుంచి షాద్‌నగర్ ..

షాబాద్ : సర్దార్‌నగర్ నుంచి చేవెళ్ల సభకు..

అలరించిన ఆటాపాట

షాబాద్ / చేవెళ్ల టౌన్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్లలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ సూపర్ సక్సెస్ అయ్యింది. సభకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ హాజరై బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు మద్దతుగా ప్రసంగించారు. గాయని మధుప్రియ, బిత్తిరిసత్తి, ప్రసాద్ కళాబృందం ఆటాపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, శాసనసభ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనచారీ, రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎంపీపీలు మల్గారి విజయలక్ష్మి, గోవర్ధన్‌రెడ్డి, గునుగుర్తి నక్షత్రం, కోట్ల ప్రశాంతిరెడ్డి, కాలె భవానీ, జడ్పీటీసీలు మర్పల్లి మాలతీ, పట్నం అవినాశ్‌రెడ్డి, కాలె జయమ్మ, గోవిందమ్మ, కాలె శ్రీకాంత్, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి, తెలంగాణ ఉద్యమ కారుడు దేశమళ్ల ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్లు మిట్ట వెంకటరంగారెడ్డి, డాక్టర్ ప్రశాంత్‌గౌడ్, నర్సింగ్‌రావు, పాపారావు, మాజీ చేవెళ్ల ఎంపీపీ మంగళి బాల్‌రాజ్, ఆయా మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, గూడూరు నర్సింగ్‌రావు, మహేందర్ రెడ్డి, గోపాల్, వాసుదేవ్‌కన్నా, నాగిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, కొలన్ ప్రభాకర్‌రెడ్డి, పొన్న నర్సింహ్మా రెడ్డి, శేరిగూడెం వెంకటయ్య, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, పోలీసు రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, మంగళి యాదగిరి, శేరి పెంటారెడ్డి, చిట్టెం మల్లారెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, మద్దెల నర్సింహులు, మండలాల నాయకులు మాణిక్యరెడ్డి, జయవంత్, కర్నె శివప్రసాద్, చల్లా శ్రీరాంరెడ్డి, గిరిధర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, చందు, శివకుమార్, మద్దూరు మల్లేశ్ పాల్గొన్నారు.

పల్లెల నుంచి పండుగలా..

షాబాద్ : కుమ్మరిగూడ నుంచి చేవెళ్ల సీఎం కేసీఆర్ సభకు వెళ్తున్న ప్రజలు

కొత్తూరు: దేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



కేశంపేట :బొదునంపల్లి నుంచి షాద్‌నగర్‌కు తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

షాబాద్, నవంబర్ 27: చేవెళ్లలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు షాబాద్ మండలం నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. సోమవారం మండలంలోని 41 గ్రామ పంచాయతీల నుండి ప్రజలు బస్సుల్లో, వాహనాల్లో చేవెళ్ల సీఎం సభకు తరలివెళ్లారు. చేవెళ్ల వరకు రహదారి అంతా గులాబీమయమైంది. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ : షాద్‌నగర్‌లో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తరలి వెళ్లారు. జై కేసీఆర్ అంటు నినాదాలు చేశారు.

కొత్తూరు : సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు కొత్తూరు నుంచి గులాబీ శ్రేణులు దండుగా బయలు దేరారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి జడ్పీటీసీ శ్రీలత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున వాహనాల్లో తరలి వెళ్లారు. 10 డీసీఎంలు, 26 బస్సులు, 50 ఆటోలు, 25 టవేరా వాహనాలు, 25 కమాండర్ జీపుల్లో బయలు దేరి వెళ్లారు. తిమ్మాపూర్ నుంచి మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, తిమ్మాపూర్ నుంచి ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, కౌన్సిలర్ కొస్గి శ్రీనివాసులు ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.

కేశంపేట : బహిరంగ సభకు కేశంపేట మండలంలోని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఎంపీపీ రవీందర్‌యాదవ్, పార్టీ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల నుంచి వందల వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివెళ్లారు. బీఆర్ఎస్ జిందాబాద్.. కారు గుర్తుకే మన ఓటు అని నినదించారు. అనంతరం ర్యాలీగా షాద్‌నగర్‌కు వెళ్లారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, BHAVIKA BEN C/o SATISH B. Flat No-506, C. Block Satellite Township, Opp: Konark Hospital, Petbasheerabad, Jeedimetla, K.V. Rangareddy, Telangana - 500067, Hereby State that I, have changed my name from BHOJANI BHAVIKA BAHEN JASHVANT LAL (Old name) to BHAVIKA BEN (New name)

WANTED

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.